క్లుప్తంగా

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



విద్యార్థులకు బంతిని అందజేసి టోర్నీని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్

తిరుపతి సిటీ: విద్యార్థులకు క్రీడలతో ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని వేదిక్ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాధా గోవింద్ త్రిపాఠి పేర్కొన్నారు. ఆదివారం వేదిక్ వర్సిటీ గ్రౌండ్‌లో ఆయన వేద విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేద విద్యతోపాటు, అధునిక విద్య, క్రీడా రంగంలోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ గోలి సుబ్రమణ్యంశర్మ, డాక్టర్ కేహెచ్ రాజేష్ కుమార్, ఉమేష్ భట్, పీఆర్‌ఓ డాక్టర్ బ్రహ్మాచారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జాలేశ్వరరావు

తిరుపతి కల్చరల్: వేమన విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో యశోదనగర్‌లోని ఎంబీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సంకల్ప, కృష్ణతేజ డెంటల్ కళాశాల ఆసుపత్రి వైద్యులు షుగర్, బీపీ, చర్మవ్యాధులు, న్యూరాలజీ, దంత సంబంధిత పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం.నాగార్జున, డాక్టర్ జాలేశ్వరరావు, మునిలక్ష్మి, తహసున్నీసా బేగం, హేమలత, కుప్పస్వామి, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ నేతలు బాలకృష్ణ, ముఖేష్, కిరణ్, రాజేష్, శ్రీనివాస్, నాగరాజ, సంకల్ప ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ ఆసిఫ్, చదలవాడ డెంటల్ కళాశాల వైద్యులు డాక్టర్ శిరీష, డాక్టర్ అక్షయ, వైద్య బృందం పాల్గొన్నారు.

బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి

తిరుపతి సిటీ: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చి జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు కేటాయించాలని బీసీ సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్వీయూ ప్రధాన గేటు వద్ద ఆయన బీసీ నాయకులతో కలసి కాగడాలతో నిరసన తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా చూడొద్దని, తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు.

ఏనుగుల దాడిలో దెబ్బతిన్న పంటలు



దెబ్బతిన్న వరి పంటను చూపుతున్న మహిళా రైతు

పాకాల: ఏనుగుల గుంపు దాడిలో వరి, పనస, అరటి తోటలు దెబ్బతిన్న సంఘటన శనివారం రాత్రి మండలంలోని పదిపుట్లబైలులో చోటు చేసుకుంది. ఆదివారం స్థానిక బాధితులు తెలిపిన వివరాల మేరకు వరుసగా ఏనుగుల దాడిలో పంట పొలాలు నష్టపోతున్నామని వాపోయారు. రాత్రి పదిపుట్లబైలు నుంచి ఏనుగుల గుంపు మండల శివారుకు చేరుకుని కాకర్లవారిపల్లి నుంచి ఐరాల మండలం గూబలవారిపల్లి, చుక్కావారిపల్లి మీదుగా అటవీ ప్రాంతంలోకి వెళ్లి పోయాయి. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల నుంచి పంట నష్టం జరగకుండా చూడాలని, అలాగే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి రూరల్: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహమ్మద్ తెలిపిన వివరాల మేరకు... కుక్కలదొడ్డికి చెందిన కొప్పాల బాలగుర్రప్ప(27) బైక్‌పై తిరుపతికి వస్తున్నాడు. అదే సమయంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

నేడు వైఎస్సార్ కాంస్య విగ్రహావిష్కరణ

రేణిగుంట: ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహాన్ని సోమవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు ఎంపీపీ తెలిపారు.

మహానగరంగా తిరుపతి

- అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా భూమన అభినయ్‌రెడ్డి
- ఆత్మీయ సమావేశంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు



ఆత్మీయ సమావేశంలో బిల్డర్స్ అసోసియేషన్ నాయకులతో మమేకమైన భూమన అభినయ్‌రెడ్డి



ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బిల్డర్లు, రియల్టర్లు

తిరుపతి మంగళం: దేశంలోని పెద్ద పెద్ద మహానగరాలకు దీటుగా తిరుపతి అభివృద్ధి చెందుతుండడం ఎంతో గర్వంగా ఉందని నగరంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు, బిల్డర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేస్తూ బ్రాండ్ అంబాసిడర్‌గా భూమన అభినయ్‌రెడ్డి నిలిచారని వారు కితాబు ఇచ్చారు. అనంతరం భూమన అభినయ్‌కి వారు దుశ్శాలువాలు కప్పి గజమాలతో సత్కరించారు. ఎన్నో ఏళ్లుగా తామంతా తిరుపతిలో రియల్ ఎస్టేట్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వంటి వ్యాపారాలు సాగిస్తున్నామని, గతంలో తిరుపతిలో పెద్దగా అభివృద్ధి లేకపోవడంతో తమ వ్యాపారాలు అంతంతగా ఉండేవని వారు చెప్పారు. అయితే గత రెండేళ్లల్లో తిరుపతిలో జరుగుతున్న అభివృద్ధితో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహానగరాలను తలపిస్తోందన్నారు. దాంతో తిరుపతిలో రియల్ ఎస్టేట్ బాగా పుంజుకుందని, దీంతో తిరుపతిలో ఆర్థిక పరిస్థితులు కూడా ఎంతో మెరుగు పడుతాయన్నారు. దీనికంతా తిరుపతి అభివృద్ధి ప్రదాత భూమన అభినయ్‌రెడ్డి పుణ్యమేనని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తమ వ్యాపారుల మద్దతు అభినయ్‌కే ఉంటుందని చెప్పారు. తిరుపతిని తాను అభివృద్ధి చేసింది గోరంతేనని, చేయాల్సింది కొండంత ఉందని భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపిస్తే ఆ కొండంత అభివృద్ధిని చేసి చూపుతానని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తానని చెప్పారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం



శ్రీతాతయ్యగుంట గంగమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే భూమన

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో చేపడుతున్న పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన భక్తులకు అందుబాటులోకి తేవాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆదేశించారు. ఆదివారం టీటీడీ చైర్మన్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చేపడుతున్న పునర్ని ర్మాణ పనులను పరిశీలించారు. త్వరలో అమ్మవారి జాతర వేడుకలు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో మమత, పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, దూది కుమారి, కో–ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి, అర్చకులు పాల్గొన్నారు.



శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో పనులను పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

పసివాడి ప్రాణాలు కాపాడిన రమాదేవి వైద్యులు



పసివాడి ప్రాణాలు కాపాడిన రమాదేవి వైద్య బృందం

తిరుపతి కల్చరల్: పుత్తూరు కొత్తవీధికి చెందిన ఎస్.రమేష్ కుమారుడు ఎస్.మినీష్(14) గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి తలకు ముఖ భాగానికి తీవ్రగాయాలయ్యాయి. దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సలహాతో తిరుపతిలోని శ్రీరమాదేవి హాస్పిటల్‌కు కటుంబసభ్యులు తీసుకుని వచ్చారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాధాకృష్ణారెడ్డి అన్నిపరీక్షలు జరిపి తలలోని మెదడు భాగంలో రక్తం గడ్డకట్టిందని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేసి తలలో గడ్డకట్టి ఉన్న హిమటోమా భాగాన్ని విజయవంతంగా తొలగించి పసివాడి ప్రాణాలు కాపాడారు. లక్షలు ఖర్చు అయ్యే ఇలాంటి ఆరోగ్య శ్రీతో ఆపరేషన్ విజయవంతం అవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ డీబీ.శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత అనుభవజ్ఞులైన న్యూరో సర్జరీ డాక్టర్ల బృందం ఉండడంతో పసివాడిని కాపాడామని తెలిపారు.

30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె.రమేష్‌బాబు

తిరుపతి కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు 30 శాతం ఐఆర్(తాత్కాలిక భృతి) వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ నేతలు డిమాండ్ చేశారు. బైరాగిపట్టెడలోని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రమేష్‌బాబు, ఎ.జగన్నాథం మాట్లాడారు. తిరుపతి జిల్లాలోని వివిధ డివిజన్లకు నూతనంగా నియమించిన ఎస్టీయూ కన్వీనర్లను ప్రకటించారు. తిరుపతి డివిజన్ కన్వీనర్‌గా సి.వాసు, శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్‌గా వి.సుధాకర్ యాదవ్, పుత్తూరు డివిజన్ కన్వీనర్‌గా ఎస్.సురేష్, గూడూరు డివిజన్ కన్వీనర్‌గా సీహెచ్.రత్నయ్య, చంద్రగిరి డివిజన్ కన్వీనర్‌గా ఎం.వెంకటరమణలను నియమించినట్లు తెలిపారు. నాగుల నాగేశ్వరరావు, కె.ధనుంజయ నాయుడు, కటారి మోహన్, రామాంజనేయులు, వేణుగోపాల్, హమీద్‌బాషా, మధుసూదన రాజు, మురళీకృష్ణ, సురేష్‌బాబు, జిల్లా మహిళా కన్వీనర్ రేణుకాదేవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మెగా ఉచిత వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శ్రీబాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో వివిధ వ్యాధులకు చెందిన 10 మంది వైద్యాధికారులు పాల్గొన్నారు. తిరుచానూరు గ్రామ పరిధిలో దాదాపుగా 700 మంది స్థానికులు మెగా ఉచిత మెడికల్ క్యాంపును వినియోగించుకున్నారు. తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. మహిళలతోపాటు చిన్నారులకు సైతం వైద్య సేవలను అందించేందుకు పేరుగాంచిన వైద్యులు రావడం అభినందనీయమన్నారు. తిరుచానూరు ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలతోపాటు రూ.50వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన వైద్యాధికారులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్, మునీంద్ర, యోగానంద, చంద్రశేఖర్, వైద్యాధికారులు కొమ్మ్మా ప్రణీత్‌రెడ్డి, మహేష్ కుమార్, తనూజ, మను, రమాదేవి, నరసింహ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం

తిరుపతి ఎడ్యుకేషన్: ఇటీవల సీఏ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ విద్యా సంస్థ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఫలితాల్లో ఆర్.సత్యా 314, ఎం.లావణ్య 265, కె.శ్రియ 259, ఆర్.యశ్వంత్ 257, దివాకర్‌రెడ్డి 256 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో 56.34శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆ విద్యాసంస్థ డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా శ్రీరేణుకా పరమేశ్వరి ఉత్సవాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: పట్నాలు వీధిలో వెలిసిన శ్రీరేణుక పరమేశ్వరి అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో ఆదివారం సాయంత్రం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ చైర్మన్‌కు నిర్వాహకులు పూర్ణకుంభం స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. న అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అర్చకులు టీటీడీ చైర్మన్‌కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భరతనాట్యం చేస్తున్న కళాకారులు

తిరుచానూరు(చంద్రగిరి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. తిరుపతికి చెందిన నాట్య గురువులు ఉమశ్రీ, దీపిక బృందం ఆధ్వర్యంలో కళాకారులు ఈ ప్రదర్శన ఇచ్చారు. ఇందులో భాగంగా మూషిక వాహన, బ్రహ్మాకోటి అఖిలాండ నాయక, ముద్దుగారే యశోద, ఇన్న శిశువు, శంభో స్వయంభో శంభో, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు, జై పద్మావతి శ్రీపద్మావతి, అయిగిరి నందిని తదితర పాటలకు కళాకారులు ఊర్మిళ, రక్షిత, శశికళ, అనన్య, ఇషిప్రియ, సాయి ప్రవస్థి, పూజిత, హర్షిత, దీప, రోషిణి, జినీష, భవిష్య రెడ్డి, పూజశ్రీ, భూమిజల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నాట్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి



పోలియో చుక్కలు వేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి
- తిరుపతిలో 207 పల్స్ పోలియో కేంద్రాలు



తిరుమలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి



ఎన్‌జీఓ కాలనీలో...



తిరుపతి రూరల్ పద్మావతిపురంలో..



పోలియో చుక్కలు వేస్తున్న కమిషనర్ అదితిసింగ్

తిరుపతి తుడా: పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు అవగాహనతో ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలను వేయిస్తేనే ఆ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. తిరుపతి నగరంలో 27 ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. నరసింహతీర్థం రోడ్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, నగర మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణలతో కలిసి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రారంభించారు. చంటి బిడ్డలకు పోలియో చుక్కలను ఆయన సుహస్తాలతో వేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పేదల వైద్యానికి సీఎం పెద్దపీట వేశారని చెప్పారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో 23 రూట్లలలో 207 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం రోజున పోలియో చుక్కలు వేసుకోనివారి కోసం ప్రత్యేకంగా 4, 5 తేదీల్లో ఇళ్ల వద్దకే వెళ్లి వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. అదనపు కమిషనర్ చరణ్‌తేజ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్ రెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మీ, పొన్నాల చంద్ర, సి.కె.రేవతి, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ క్రాంతి, నాయకులు దుద్దేల బాబు, మోహన్, డాక్టర్ నరసింహబాబు, చానూ బాయ్, మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యదర్శులు, ఆశా వర్కులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో పల్స్ పోలియో

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఈవో ఏవీ ధర్మారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో 25 ప్రాంతాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భక్తులు, స్థానికులు 0 నుండి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్లు డాక్టర్ బి.కుసుమకుమారి, డాక్టర్ ఎస్.కుసుమకుమారి, హెడ్ నర్సులు కృష్ణకుమారి, సావిత్రమ్మ, వైద్య, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో పల్స్ పోలియో



తుమ్మలగుంటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: మండలంలోని తుమ్మలగుంటలో పల్స్ పోలియోను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొత్తం 28 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సకాలంలో పోలియో చుక్కలు వేయించి పిల్లను అంగవైకల్యం నుంచి కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

వారపు సంతలో భోజన సౌకర్యం



అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చంద్రగిరి: వారపు సంతలో వ్యాపారాలు చేసుకునే రైతన్నలకు, వ్యాపారులకు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నుంచి 4 గంటల వరకు సుమారు వెయ్యి మందికి భోజనాలు పంపిణీ చేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రతి అదివారం సంతలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వ్యాపారాలు చేసుకునే వర్తకులు, రైతులకు మధ్యాహ్నం ఆకలితో పస్తులుండకూడదని తమ నాయకుడు తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంకల్పించారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, అంగేరి రాజశేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏనుగుల దాడిలో దెబ్బతిన్న పంటలు



దెబ్బతిన్న వరి పంటను చూపుతున్న మహిళా రైతు

పాకాల: ఏనుగుల గుంపు దాడిలో వరి, పనస, అరటి తోటలు దెబ్బతిన్న సంఘటన శనివారం రాత్రి మండలంలోని పదిపుట్లబైలులో చోటు చేసుకుంది. ఆదివారం స్థానిక బాధితులు తెలిపిన వివరాల మేరకు వరుసగా ఏనుగుల దాడిలో పంట పొలాలు నష్టపోతున్నామని వాపోయారు. రాత్రి పదిపుట్లబైలు నుంచి ఏనుగుల గుంపు మండల శివారుకు చేరుకుని కాకర్లవారిపల్లి నుంచి ఐరాల మండలం గూబలవారిపల్లి, చుక్కావారిపల్లి మీదుగా అటవీ ప్రాంతంలోకి వెళ్లి పోయాయి. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల నుంచి పంట నష్టం జరగకుండా చూడాలని, అలాగే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



విద్యార్థులకు బంతిని అందజేసి టోర్నీని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్

తిరుపతి సిటీ: విద్యార్థులకు క్రీడలతో ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని వేదిక్ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాధా గోవింద్ త్రిపాఠి పేర్కొన్నారు. ఆదివారం వేదిక్ వర్సిటీ గ్రౌండ్‌లో ఆయన వేద విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేద విద్యతోపాటు, అధునిక విద్య, క్రీడా రంగంలోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ గోలి సుబ్రమణ్యంశర్మ, డాక్టర్ కేహెచ్ రాజేష్ కుమార్, ఉమేష్ భట్, పీఆర్‌ఓ డాక్టర్ బ్రహ్మాచారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జాలేశ్వరరావు

తిరుపతి కల్చరల్: వేమన విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో యశోదనగర్‌లోని ఎంబీ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సంకల్ప, కృష్ణతేజ డెంటల్ కళాశాల ఆసుపత్రి వైద్యులు షుగర్, బీపీ, చర్మవ్యాధులు, న్యూరాలజీ, దంత సంబంధిత పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం.నాగార్జున, డాక్టర్ జాలేశ్వరరావు, మునిలక్ష్మి, తహసున్నీసా బేగం, హేమలత, కుప్పస్వామి, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ నేతలు బాలకృష్ణ, ముఖేష్, కిరణ్, రాజేష్, శ్రీనివాస్, నాగరాజ, సంకల్ప ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ ఆసిఫ్, చదలవాడ డెంటల్ కళాశాల వైద్యులు డాక్టర్ శిరీష, డాక్టర్ అక్షయ, వైద్య బృందం పాల్గొన్నారు.

30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి

తిరుపతి కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు 30 శాతం ఐఆర్(తాత్కాలిక భృతి) వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ నేతలు డిమాండ్ చేశారు. బైరాగిపట్టెడలోని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రమేష్‌బాబు, ఎ.జగన్నాథం మాట్లాడారు. తిరుపతి జిల్లాలోని వివిధ డివిజన్లకు నూతనంగా నియమించిన ఎస్టీయూ కన్వీనర్లను ప్రకటించారు. తిరుపతి డివిజన్ కన్వీనర్‌గా సి.వాసు, శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్‌గా వి.సుధాకర్ యాదవ్, పుత్తూరు డివిజన్ కన్వీనర్‌గా ఎస్.సురేష్, గూడూరు డివిజన్ కన్వీనర్‌గా సీహెచ్.రత్నయ్య, చంద్రగిరి డివిజన్ కన్వీనర్‌గా ఎం.వెంకటరమణలను నియమించినట్లు తెలిపారు. నాగుల నాగేశ్వరరావు, కె.ధనుంజయ నాయుడు, కటారి మోహన్, రామాంజనేయులు, వేణుగోపాల్, హమీద్‌బాషా, మధుసూదనరాజు, మురళీకృష్ణ, సురేష్‌బాబు, జిల్లా మహిళా కన్వీనర్ రేణుకాదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి రూరల్: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహమ్మద్ తెలిపిన వివరాల మేరకు... కుక్కలదొడ్డికి చెందిన కొప్పాల బాలగుర్రప్ప(27) బైక్‌పై తిరుపతికి వస్తున్నాడు. అదే సమయంలో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

నాగాలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు

- కరపత్రాలను ఆవిష్కరించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: జాతీయ రహదారి సమీపంలో వెలసిన ప్రతిష్టాత్మకమైన శ్రీనాగాలమ్మ అమ్మవారి ఆలయ పునః యంత్ర ప్రతిష్ట సమేత శ్రీగణపతి, శ్రీసుబ్రమణ్య స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి నిర్వాహకులు ఆహ్వానించారు. ఆదివారం ఆలయ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు నాగాలమ్మ ఆలయానికి చేరుకున్న మోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరు కానున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ వివరాలు

11వ తేదీ ఉదయం 10.25 గంటలకు గణపతి, సుబ్రమణ్య స్వామి సహిత శ్రీ నాగాలమ్మ ఆలయ కుంబాభిషేక మహోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. వేకువ జామున వేద స్వస్తితో యాగశాల ప్రదక్షిణం, భూత బలిహరణం, యాగాశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య మండప పారాయణం, అఖండ దీపారాధన, మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు పూజ, వాస్తు హోమం, చతుర్వేద స్వస్తి, నీరాజన మంత్ర పుష్ప కార్యక్రమాలు ఉంటాయి. 12వ తేదీ గణపతి పూజ, హోమం నిర్వహించనున్నారు. సాయంత్రం మండపారాధన, యాగాశాలార్చన, శాలాంగ దేవతా హోమాలు, శాంతి హోమాలు ఉంటాయన్నారు. 13వ తేదీ గణపతి పూజ, పంచగవ్య మార్జనాలు, కళాన్యసములు, యంత్రవిగ్రహ ఖర ప్రతిష్ట సమిత, కుంభజల సంప్రోక్షణ, మూలమంత్ర హోమాలు, మహా పూర్ణాహుతి, అగ్నిప్రదక్షిణలు ఉంటాయన్నారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మూలస్థానమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఒంటి శివశంకరరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోవర్ధన్ గుప్త, రాయలపురం సర్పంచ్ వెంకటయ్య, ఇతర నాయకులు ప్రసాద్, మదనమోహన్‌రెడ్డి, నగిరి చంద్ర, కొత్తపాటి హరి, ప్రవీణ్, మదన్, తానాటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



రూ.75 వేల చెక్కును అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఉపయుక్తంగా నిలుస్తున్నాయని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి మండలం తొండవాడకు చెందిన సుజాతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది. పేదరాలైన ఆమెకు వైద్య ఖర్చులు ఎక్కువ కావడంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు రూ.70 వేలు మంజూరు అయ్యాయి. బాధితురాలు సుజాతమ్మకు వచ్చిన రూ.70 వేలు చెక్కును ఆమె కుమార్తె మౌనికకు తుమ్మలగుంటలో ఆదివారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తుమ్మలగుంటలో పల్స్ పోలియో



తుమ్మలగుంటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: మండలంలోని తుమ్మలగుంటలో పల్స్ పోలియోను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొత్తం 28 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సకాలంలో పోలియో చుక్కలు వేయించి పిల్లను అంగవైకల్యం నుంచి కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు



ఎర్రావారిపాళెం మండలం పచ్చార్లవాండ్లపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న నెరబైలు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బీవై కృష్ణచైతన్య, డాక్టర్ జె.సుమంత్, అంగన్‌వాడీ టీచర్ బి.ఎల్లమ్మ, ఏఎన్ఎం కుసుమకుమారి

చంద్రగిరి: చిన్నారుల నిండు జీవితం సురక్షితంగా కొనసాగాలంటే పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని చంద్రగిరి ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన రామిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా అన్ని చోట్ల పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొటాల పరిధిలోని 35 బూత్‌లలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కుసుమతో పాటు తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకట సూర్యసాయి పాల్గొన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. సోమ, మంగళవారాల్లో వైద్యాధికారులు ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి, చుక్కలు వేయించుకోని చిన్నారులకు చుక్కలను వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి



తిరుచానూరు పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం



రామిరెడ్డిపల్లిలో చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి



పాకాలలో పోలియో చుక్కలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జెడ్పీటీసీ



తిరుపతి రూరల్ పద్మావతిపురంలో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ జ్యోతి రాజేంద్ర

రెండు చుక్కలతో పోలియో దూరం

రామచంద్రాపురం: రెండు చుక్కల పోలియో మందును పిల్లలకు వేయడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా కాపాడొచ్చని ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గంగిరెడ్డిపల్లిలో పల్స్‌పోలియో కార్యక్రమం ప్రారంభించారు. డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు శేషాద్రిరెడ్డి, యశ్వంత్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు

పాకాల: పిల్లల బంగారు భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేసే కార్యక్రమానికి ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులకు వారి చేతుల మీదుగా పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 40 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు భగవతి, రమణ, అయ్యప్ప, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మెగా ఉచిత వైద్య శిబిరంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శ్రీబాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో వివిధ వ్యాధులకు చెందిన 10 మంది వైద్యాధికారులు పాల్గొన్నారు. తిరుచానూరు గ్రామ పరిధిలో దాదాపుగా 700 మంది స్థానికులు మెగా ఉచిత మెడికల్ క్యాంపును వినియోగించుకున్నారు. తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సహకారంతో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. మహిళలతోపాటు చిన్నారులకు సైతం వైద్య సేవలను అందించేందుకు పేరుగాంచిన వైద్యులు రావడం అభినందనీయమన్నారు. తిరుచానూరు ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలతోపాటు రూ.50వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన వైద్యాధికారులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్, మునీంద్ర, యోగానంద, చంద్రశేఖర్, వైద్యాధికారులు కొమ్మా ప్రణీత్‌రెడ్డి, మహేష్ కుమార్, తనూజ, మను, రమాదేవి, నరసింహ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో భోజన సౌకర్యం



అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చంద్రగిరి: వారపు సంతలో వ్యాపారాలు చేసుకునే రైతన్నలకు, వ్యాపారులకు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నుంచి 4 గంటల వరకు సుమారు వెయ్యి మందికి భోజనాలు పంపిణీ చేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా ప్రతి ఆదివారం సంతలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వ్యాపారాలు చేసుకునే వర్తకులు, రైతులకు మధ్యాహ్నం ఆకలితో పస్తు లుండకూడదని తమ నాయకుడు తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంకల్పించారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, అంగేరి రాజశేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం



శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో పనులను పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో చేపడుతున్న పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన భక్తులకు అందుబాటులోకి తేవాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆదేశించారు. ఆదివారం టీటీడీ చైర్మన్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చేపడుతున్న పునర్ని ర్మాణ పనులను పరిశీలించారు. త్వరలో అమ్మవారి జాతర వేడుకలు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో మమత, పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, దూది కుమారి, కో–ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి, అర్చకులు పాల్గొన్నారు.

శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందని కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 22వ తేదీ నుంచి రెండు రోజులపాటు జాతీయ అంచనా, అక్రిడేషన్ సిబ్బంది కళాశాలను పరిశీలించారని తెలిపారు. ప్రధానంగా కళాశాలలో పరిశోధన కేంద్రాలను, తరగతి గదులు, మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారని తెలియజేశారు. ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది కృషి ఫలితంగా ఈ విషయం సాధించామని డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్ కుమార్‌రెడ్డి తెలిపారు. నాక్ ఏ గ్రేడ్‌కు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా శ్రీరేణుకా పరమేశ్వరి ఉత్సవాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: పట్నూలు వీధిలో వెలిసిన శ్రీరేణుక పరమేశ్వరి అమ్మవారి వార్షిక మహోత్సవాల్లో ఆదివారం సాయంత్రం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ చైర్మన్‌కు నిర్వాహకులు పూర్ణకుంభం స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. న అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అర్చకులు టీటీడీ చైర్మన్‌కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి

తిరుపతి సిటీ: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చి జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు కేటాయించాలని బీసీ సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్వీయూ ప్రధాన గేటు వద్ద ఆయన బీసీ నాయకులతో కలసి కాగడాలతో నిరసన తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా చూడొద్దని, తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు.

సీఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం

తిరుపతి ఎడ్యుకేషన్: ఇటీవల సీఏ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ విద్యా సంస్థ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఫలితాల్లో ఆర్.సత్యా 314, ఎం.లావణ్య 265, కె.శ్రియ 259, ఆర్.యశ్వంత్ 257, దివాకర్‌రెడ్డి 256 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో 56.34శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆ విద్యాసంస్థ డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భరతనాట్యం చేస్తున్న కళాకారులు



తిరుచానూరు(చంద్రగిరి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. తిరుపతికి చెందిన నాట్య గురువులు ఉమశ్రీ, దీపిక బృందం ఆధ్వర్యంలో కళాకారులు ఈ ప్రదర్శన ఇచ్చారు. ఇందులో భాగంగా మూషిక వాహన, బ్రహ్మకోటి అఖిలాండ నాయక, ముద్దుగారే యశోద, ఇన్న శిశువు, శంభో స్వయంభో శంభో, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు, జై పద్మావతి శ్రీపద్మావతి, అయిగిరి నందిని తదితర పాటలకు కళాకారులు ఊర్మిళ, రక్షిత, శశికళ, అనన్య, ఇషిప్రియ, సాయి ప్రవస్థి, పూజిత, హర్షిత, దీప, రోషిణి, జినీష, భవిష్య రెడ్డి, పూజశ్రీ, భూమిజల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నాట్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.